క్లుప్తంగా

మల్లూరమ్మకు పూజలు

చిన్నమండెం : మల్లూరు గ్రామంలో కొలువైన మల్లూరమ్మకు భక్తులు పూజలు నిర్వహించారు. ఆదివారం అర్చకులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. మొక్కుబడులు తీరిన భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించారు. భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందించారు.

ఘనంగా ఏకవీరమ్మ జాతర



గ్రామోత్సవంలో అమ్మవారిని ఊరేగిస్తున్న దృశ్యం

ఓబులవారిపల్లె : జె.వడ్డిపల్లెలో వెలసిన ఏకవీరమ్మ జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఏకవీరమ్మ ఉత్సవ విగ్రహాన్ని మండల కేంద్రంలోని గ్రామాలలో ఊరేగించారు. భక్తులు కాయాకర్పూరం సమర్పించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. జాతర అమ్మవారి మూలవిరాట్‌ను పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పొంగుబాలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

లక్కిరెడ్డిపల్లె : అగ్నిప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అగ్నిమాపక ఇన్‌చార్జ్ ఎం.సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాలలో ఆయన భాగంగా ఆదివారం స్థానిక ఫైర్ స్టేషన్‌లో అగ్నిమాపక వారోత్సవాల కరపత్రాలను ఆదివారం ఎస్‌ఐ విష్ణువర్దన్‌తో కలిసి సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా లక్కిరెడ్డిపల్లె ఎస్‌ఐ విష్ణువర్దన్ మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు సిబ్బంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రమాదాల నుంచి కాపాడటం జరుగుతుందన్నారు. ఎక్కడైనా అగ్నిప్రమాదాలు సంభవిస్తే 08567-234199, 101 నంబర్లకు తెలియజేయాలన్నారు.

అల్లర్లకు పాల్పడితే చర్యలు

రామాపురం : రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు అల్లర్లు జరిగే గ్రామాలను గుర్తించి శనివారం 40 మంది కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. డీఎస్పీ మహబూబ్‌బాషా పర్యవేక్షణలో మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో కవాతు నిర్వహించారు.

సీఎం జగన్‌పై దాడి హేయమైన చర్య

సంబేపల్లె : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై జరిగిన దాడి సంఘటన హేయమైన చర్య అని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్దన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజల హృదయాలను గెలుచుకున్న సీఎం జగన్‌మోహన్ రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పడుతుంటే ప్రతిపక్షాలు జీర్ణించుకోలేక దాడికి పాల్పడడం హేయమన్నారు. ఎన్నికలలో గెలువలేమన్న అక్కసుతోనే రౌడీమూకలతో దాడి చేయించడం సిగ్గుచేటన్నారు. దాడి చేసిన వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఉదయకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

నిందితులను గుర్తించి శిక్షించాలి

ఓబులవారిపల్లె : సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఒంటరిగా ఎదుర్కోలేకనే టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలు హత్యాయత్నానికి పాల్పడ్డాయని ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంక్షేమాభివృద్ధికి రాష్ట్రంలో ఎనలేని కృషి చేస్తున్న సీఎం వైఎస్ జగన్ దేశంలోనే అత్యంత ప్రజాదరణ ఉన్న సీఎం అన్నారు. ప్రస్తుతం సర్వేలన్నీ వైఎస్సార్‌సీపీ వైపే మగ్గు చూపుతుండటాన్ని జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు సీఎంపై దాడి చేయడాన్ని దుశ్చర్యగా అభివర్ణించారు. నిందితులను, కారకులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీని గెలిపించండి

సిద్దవటం : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై హత్యాయత్నం చేయడం దుర్మార్గమైన చర్య అని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరిరెడ్డి అన్నారు. సిద్దవటం మండలంలోని పి.కొత్తపల్లి, వెంకటాయపల్లి, చలమారెడ్డి కొట్టాలు, జ్యోతి గొల్లపల్లె, జ్యోతి, ఖాదర్‌బంగ్లా గ్రామాల్లో ఆదివారం మహిళలతో ఇంటింటి తిరుగుతూ రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డిని, ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డిల ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారం కోరారు.

నేడు డయల్ యువర్ డీఎం

రాజంపేట : రాజంపేట ఆర్టీసీ డిపో కార్యాలయంలో డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని ఈనెల 15న (సోమవారం) ఉదయం 11 గంటలకు నిర్వహిస్తామని ఆదివారం డీఎం గుండాల రమణయ్య ఇక్కడి విలేకర్లకు తెలిపారు. ప్రయాణీకులు తమ సమస్యలను, సూచనలు, సలహాలను తెలియజేయాలన్నారు. 99592 25775 నంబరుకు ఫోన్‌కు చేయాలని కోరారు.

అంబేడ్కర్ ఆశయాలు జగన్‌తోనే సాధ్యం

ఒంటిమిట్ట: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఆకేపాటి వేణుగోపాల్ రెడ్డి, ఇరగంరెడ్డి సుబ్బారెడ్డిలు అన్నారు. ఆదివారం వారు అంబేడ్కర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఎంపై జరిగిన దాడిని వారు తీవ్రంగా ఖండించారు. దాడులతో సీఎం జగన్ ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతియ్యలేరని వారు తెలియజేశారు.

మహనీయుడు.. అంబేడ్కరుడు

- వాడవాడలా అంబేడ్కర్ జయంతి
- ఘన నివాళి అర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజా సంఘాలు
- అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలంటూ పిలుపు



రైల్వేకోడూరు: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు



గాలివీడు: అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

రాజంపేట : నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేడ్కర్ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. సబ్ కలెక్టరేట్‌లో రాజ్యాంగ నిర్మాత డా.అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి రాజంపేట రిటర్నింగ్ ఆఫీసర్ టి.మోహనరావు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఏఆర్వో ఇన్నానాథన్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ శ్రీను, డీటీ లవన్ కుమార్, సబ్ కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సుండుపల్లెలో..

సుండుపల్లె మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద జయంతి సంబరాలు జరిగాయి. అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమసమాజ నిర్మాణం, అంబేడ్కర్ ఆశయాలే స్ఫూర్తిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన కొనసాగిందన్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్

రాయచోటి అర్బన్ : ప్రపంచ ప్రజ్ఞాశీలి, బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ అని జిల్లా సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్, మున్సిపల్ చైర్మన్ చిల్లీస్ ఫయాజ్‌బాషా, కమిషనర్ వాసుబాబులు అన్నారు. అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని మాసాపేటలోని జాతీయ రహదారిపై ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి తరానికి అంబేడ్కర్ స్ఫూర్తి ప్రదాత అన్నారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడిచి ఆయన ఆశయసాధనకు కృషి చేయాలంటూ కోరారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అలానే పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్, పీడీఎస్‌యూ వ్యవస్థాపకుడు జార్జిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని స్థానిక శ్రీనివాస ఐటీఐలో వారి చిత్రపటాలకు ఘనంగా నివాళులర్పించారు.

ఏపీయూఎస్ ఆధ్వర్యంలో..

రాయచోటి టౌన్ : పట్టణంలోని మాసాపేట బ్రిడ్జిపై నిర్మించిన అంబేడ్కర్ విగ్రహానికి (ఏపీయూఎస్) ఆపస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు నరేంద్ర, కార్యదర్శి జి.బాలాజీ శ్రీనివాసులు, చెన్న కృష్ణ, రెడ్డిరాజు, మధుసూదన్, రాంప్రసాద్, సభ్యులు రాచరాయుడు, ఓబులేసు పాల్గొన్నారు.

విశ్వమేధావి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్

రాజంపేట టౌన్ : ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రపంచ మేధావి అని జెడ్పీ చైర్మన్ సోదరుడు ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు గంటా నరహరి తెలిపారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ సర్కిల్‌లో ఆదివారం అంబేడ్కర్ జయంతి వేడుకలను డీసీఎంఎస్ మాజీ చైర్మన్ దండు గోపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆకేపాటి అనిల్‌కుమార్‌రెడ్డి, గంటా నరహరి పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

సిద్దవటంలో..

సిద్దవటం : మండలంలోని పలు గ్రామ సచివాలయాలలో ఆయా పంచాయతీల సర్పంచ్‌లు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంతే గాకుండా పలు గ్రామాల్లో ఎస్సీ, ఎస్టీ వర్గాల వారు కూడా అంబేడ్కర్ జయంతి వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా సిద్దవటంలో ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక మండల అధ్యక్షుడు శివకుమార్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చిత్రపటాన్ని ట్రాక్టర్‌లో ఉంచి పూలతో అలంకరించి సిద్దవటం దిగువపేట నుంచి పోలీసు స్టేషన్ క్రాస్ రోడ్డు వరకు ఊరేగింపు నిర్వహించారు.

ఓబులవారిపల్లెలో..

ఓబులవారిపల్లె : భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆదివారం మండల వ్యాప్తంగా వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నఓరంపాడు అడ్డరోడ్డులో ఏపీటీడీసీ డైరెక్టర్ వత్తలూరు సాయికిషోర్ రెడ్డి అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. మంగంపేట ఏపీఎండీసీ కార్యాలయంలో సీపీఓ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో, చిన్నఓరంపాడు అడ్డరోడ్డులో తల్లెం భరత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్

రైల్వేకోడూరు : మహోన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలో రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాలర్పించారు. ఈ సందర్భంగా కొరముట్ల మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికి ఆదర్శమన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పంజం సుకుమార్ రెడ్డి, ఎల్వీ మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ రత్నమ్మ, సుబ్బ రామరాజు, ముజీబ్, ఎం.నాగేంద్ర, సుధాకర్‌రాజులు, అడ్వకేట్ ఆర్‌సీ సురేష్‌బాబు, సీహెచ్ రమేష్, సర్పంచ్ శివయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయంకోసం రాజీలేని పోరాటం

లక్కిరెడ్డిపల్లె : సామాజిక న్యాయం కోసం రాజీలేని పోరాటం చేసిన మహనీయుడు డాక్టర్ భీంరావ్ అంబేడ్కర్ అని రాష్ట్ర వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్ రెడ్డి, ఎంపీపీ సుదర్శన్ రెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా నాయకులు వారివారి నివాసాల్లో అంబేడ్కర్ చిత్రపటాలకు నివాళి అర్పించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

చిట్వేలిలో..

చిట్వేలి : డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ సర్కిల్‌లోని ఆయన విగ్రహానికి దళిత సంఘాల నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

పెనగలూరులో..

పెనగలూరు (ఓబులవారిపల్లె) : రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ఆదివారం మండలంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. పెనగలూరు హాస్టల్ పక్కన ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పలువురు నాయకులు నివాళులర్పించారు. జెడ్పీటీసీ సుబ్బరాయుడు అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పించారు. కంబాలకుంటలో దళితులు నిలువెత్తు అంబేడ్కర్ చిత్రపటంతో గ్రామంలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.

అంబేడ్కర్ జీవితం అందరికీ ఆదర్శం

రాజంపేట : అట్టడుగు వర్గాల అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నాగిరెడ్డిపల్లె సర్పంచ్ సూర్యనారాయణ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి నందలూరులోని ఆయన విగ్రహానికి ఎంపీపీ, ఆకేపాటి అనిల్‌లతో కలసి ఎంపీ ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉర్లగట్టుపోడు యూత్ ఆధ్వర్యంలో..

రైల్వేకోడూరు అర్బన్ : మండలంలోని ఉర్లగట్టుపోడు యూత్ అధ్యక్షుడు పలిగల రాజా ఆధ్వర్యంలో డాక్టర్ అంబేడ్కర్ జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.



నందలూరులో నివాళి అర్పిస్తున్న రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి



సుండుపల్లెలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న ఆకేపాటి, స్థానిక నేతలు



లక్కిరెడ్డిపల్లె: అంబేడ్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్ కుమార్ రెడ్డి



రాజంపేట టౌన్: అంబేడ్కర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు

స్ఫూర్తి ప్రదాత 'అంబేడ్కర్'

గాలివీడు : డా.బాబాసాహెబ్ అంబేడ్కర్ నేటి తరానికి స్ఫూర్తి ప్రదాత అని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. అంబేడ్కర్ జయంతి సందర్భంగా ఆదివారం తూముకుంట హరిజనవాడలో అంబేడ్కర్ చిత్రపటానికి స్థానిక దళితులు, నాయకులతో కలసి శ్రీకాంత్‌రెడ్డి నివాళులర్పించారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడిచి, ఆశయ సాధనకు కృషి చేసినప్పుడే వారికి నిజమైన నివాళులర్పించిన వారమవుతామని తెలిపారు.

మంచి జరిగి ఉంటేనే ఓట్లు వేయండి

ప్రచారంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



తూముకుంటలో మహిళకు సంక్షేమ పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

గాలివీడు : రాష్ట్రంలో పేద ప్రజల కోసం జగనన్నను మరోమారు ముఖ్యమంత్రిని చేసుకుందామని రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, లక్కిరెడ్డిపల్లె మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డిలు అన్నారు. ఆదివారం మండలంలోని తూముకుంట, వెలిగల్లు, ప్యారంపల్లె, గోపనపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలలో నాయకులకు అడుగడుగున ప్రజలు ఘన స్వాగతాలు పలికారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలన సంక్షేమానికి చిరునామా అని, చంద్రబాబు పాలన అవినీతికి కేరాఫ్ అని అన్నారు. 2014లో ఎన్నికల్లో ఇచ్చిన 600 హామీలలో ఒక్కటైనా పూర్తిగా అమలు చేశారా అనేది ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. ఇంటికి ఒక ఉద్యోగం అని చెప్పిన మాటను గాలిలో కలిపారన్నారు. బాబు పాలన దోచుకో దాచుకో అన్నట్లు సాగిందని, ఇప్పుడు అవినీతి పరులు, దోపిడీ దారులందరూ కలిసి కూటమిగా వస్తున్నారని ప్రజలు గమనించాలన్నారు. బాబు హామీలను నమ్మి ఓటు వేస్తే ఇప్పుడున్న సంక్షేమ పథకాలు రద్దు చేస్తారని ప్రజలను జాగృతి చేశారు. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తిరిగి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ గడికోట సుధీప్‌రెడ్డి, ఎంపీపీ జల్లా పద్మావతమ్మ, వైస్ ఎంపీపీ యదుభూషణ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నాగభూషన్‌రెడ్డి, జెడ్పీటీసీ ఖాదర్ మొహిద్దీన్, సర్పంచ్‌లు బాబా ఫకృద్దీన్, ఉమాపతి రెడ్డి, చెన్నకేశవరెడ్డి, దీప్తి వెంకటాద్రి, ఉమాప్రభాకర్, ఎంపీటీసీ చంద్రప్రకాష్‌రెడ్డి, అమానుల్లా, నవాజ్ అలీ, మాజీ ఎంపీపీ చిన్నారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రమేష్‌రెడ్డి, సచివాలయం కన్వీనర్ ఆంజనేయులురెడ్డి, రమణారెడ్డి, మహిళా నాయకురాలు నాగేశ్వరమ్మ, మాజీ సర్పంచ్ చంద్రారెడ్డి, మనోహర్ రెడ్డి, విశ్వనాథరెడ్డి, ఉప సర్పంచ్ చంద్రనాయక్, పల్లపు శ్రీరాములు, పరుశురాం, భద్రయ్య, మహబూబ్‌బాషా, కార్యకర్తలు పాల్గొన్నారు.

మరింత అభివృద్ధికి ఫ్యాన్‌కు ఓటేయండి

ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి సతీమణి శివలలిత



ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సతీమణి శివలలిత

రాయచోటి : ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు మరో అవకాశం ఇస్తే రాయచోటి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారని శ్రీకాంత్‌రెడ్డి సతీమణి శివలలిత అన్నారు. ఆదివారం రాయచోటి పట్టణ పరిధిలోని 3, 4వ వార్డులలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, స్థానిక కౌన్సిలర్‌లు అల్తాఫ్, కొలిమి హరున్‌బాషాలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాయచోటిని జిల్లా కేంద్రంగా చేయించి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారన్నారు. ఎన్నికల్లో మారోమారు ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా శ్రీకాంత్‌రెడ్డిని, ఎంపీగా మిథున్‌రెడ్డిలను గెలిపించాలని ఓటర్లను ఆమె అభ్యర్థించారు. ప్రజలకు పథకాలను వివరిస్తూ ఓటర్లను ఆకట్టుకున్నారు. ఇంటి ముందుకు వచ్చిన ఎమ్మెల్యే సతీమణికి స్థానికులు ఘన స్వాగతం పలికారు. ప్రచారంలో కౌన్సిలర్లు ఇర్ఫాన్, జానం, రవీంద్ర, వెంకటరామిరెడ్డి, ఈశ్వర్ ప్రసాద్, జానం రాధ, నాయకులు ఉమర్, జాఫర్ అలీఖాన్, కొలిమి న్యామత్, కొలిమి ఇనాయత్, వైఎస్ఆర్ ఖదీర్, అబూజర్, నవాజ్, మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, కొలిమి హరూన్, అల్తాఫ్, మాసాపేట విక్కీ, తబ్రేజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెలన్నీ చుట్టేస్తూ.. ఓటును అభ్యర్థిస్తూ

- రాజంపేటలో ప్రచారాన్ని ముమ్మరం చేసిన వైఎస్సార్‌సీపీ
- ప్రజల నుంచి నాయకులకు అనూహ్య మద్దతు



ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి

రాజంపేట : సుండుపల్లె మండలంలో రెండు రోజుల పాటు ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమరనాథరెడ్డి ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఆదివారం పొలిమేర గ్రామ పంచాయతీలోని శీతంపేట, గుంత రాజుపల్లె, పెద్దపల్లి, నగిరి, కమ్మగుట్టపల్లెతోపాటు పలు గ్రామాల్లో ఆకేపాటి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఓటర్లను ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. చంద్రబాబును విశ్వసిస్తే రాష్ట్రాన్ని నాశనం చేస్తారని తెలియజేశారు. ఆయన వెంట యర్రపురెడ్డి అజయ్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అజంతమ్మ, మండల కన్వీనర్ రామస్వామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రెహమాన్‌ఖాన్, సింగల్‌విండో మధుసూదన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు అజంతారాణి, సంయుక్త కార్యదర్శి ఆరంరెడ్డి, నాయకులు భానుప్రకాశ్‌రెడ్డి, జెడ్పీటీసీ ఇస్మాయిల్, మైనార్టీ నాయకులు రహీంబాషా, కలీంబాషా, ఎస్టీ నేతలు నాగేంద్రనాయక్, చంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాబు చీకటి రాజకీయాలకు ప్రజలే సమాధి కడతారు

పుల్లంపేట : విజయవాడలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై శనివారం రాత్రి పచ్చమూకలు చేసిన దాడిని నిరసిస్తూ ఆదివారం ఉదయం పుల్లంపేట బైపాస్‌లో పుల్లంపేట ఎంపీపీ ముద్దా బాబుల్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ విజయవాడలో జగనన్నకు లభించిన ప్రజాదరణ చూసి ఓర్వలేక చంద్రబాబు దాడి చేయించారని ఆరోపించారు. చంద్రబాబు నీచ రాజకీయాలకు ప్రజలు శాశ్వతంగా సమాధి కట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని తెలియజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ముస్తాక్, మడగలం శ్రీను, రిజ్వాన్, సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాస్ రెడ్డి, వై.మల్లికార్జున రెడ్డి, నాగిరెడ్డి సుదర్శన్ రెడ్డి, రంగారెడ్డి, నలినికాంత్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్‌కు వెన్నుదన్నుగా నిలవండి



మాట్లాడుతున్న ఎంపీపీ మేడా, అనిల్ రెడ్డిలు

రాజంపేట : నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ పంచాయతీలోని మైనార్టీల ఆత్మీయ సమావేశం ఆదివారం సాయంత్రం జేసీఎస్ కన్వీనర్ కరిముల్లాఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఆత్మీయ సమావేశానికి ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి, రాజంపేట ఇన్‌చార్జ్ ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నాగిరెడ్డిపల్లి పంచాయతీ కార్యాలయం నుండి మైనార్టీలు ర్యాలీగా కరిముల్లా ఖాన్ స్వగృహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించారన్నారు. మైనార్టీలు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వెన్నదన్నుగా నిలిచి మరొక్కసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలన్నారు. పార్లమెంట్ అభ్యర్థిగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని, అసెంబ్లీ అభ్యర్థిగా ఆకేపాటి అమరనాథరెడ్డిలను ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మైనార్టీలు పాల్గొన్నారు.

చంద్రబాబుకు ప్రజలే బుద్ధి చెప్తారు

రాయచోటి అర్బన్ : ఎన్నికల్లో ఓటమి భయంతోనే టిడిపి నేతలు సీఎం వైఎస్ జగన్‌పై హత్యాయత్నానికి ఒడిగట్టారని జిల్లా వైఎస్ఆర్‌సీపీ బీసీ విభాగం అధ్యక్షుడు విజయభాస్కర్ అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంక్షేమ పథకాలతో పేదల గుండెల్లో వైఎస్ నిలిచారన్నారు. దీనిని తట్టుకోలేని ప్రతిపక్షాలు దాడికి తెగబడ్డాయన్నారు. జగనన్నకు ప్రజాశీస్సులు, దేవుడి ఆశీస్సులు ఉన్నంతవరకు ఆయనను ఎవరూ ఏమి చేయలేరన్నారు. రాజకీయ ప్రత్యర్థులను అంతమొందించైనా ముఖ్యమంత్రి పీఠం ఎక్కాలన్నదే చంద్రబాబు నైజం అని తీవ్రంగా ఆరోపించారు. దాడిని హేళనగా మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రతిపక్షాలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారంటూ తెలయజేశారు. సమావేశంలో వైఎస్ఆర్‌సీపీ కౌన్సిలర్ ఈశ్వర్ ప్రసాద్, నతేలు మల్‌రెడ్డి, ఖాదర్‌వలీ, అమీర్‌బాషా, జావీద్ హుస్సేన్, సాదిక్, విక్కీ, సురేష్, షబ్బీర్, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికి లబ్ధి చేకూర్చాం.. ఆశీర్వదించండి


ఎన్నికల ప్రచారంలో ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు



ప్రచారంలో మహిళకు అభివాదం చేస్తున్న విప్ కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఇంటింటికి లబ్ధి చేకూర్చామని, రాబోయే ఎన్నికల్లో ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు కోరారు. ఆదివారం తిమ్మిశెట్టిపల్లె పంచాయతీలోని గ్రామాలలో పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక ఆలయాల్లో పూజలు నిర్వహించిన అనంతరం ఆయా పంచాయతీల పరిధిలోని గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి కరపత్రాలు అందజేశారు. అలాగే గ్రామాలలో ఎమ్మెల్యే కొరముట్లకు మహిళలు హారతులిచ్చి ఘనస్వాగతం పలికారు. గ్రామాలలో ఇంటింటికి వెళ్లి అమూల్యమైన రెండు ఓట్లను అసెంబ్లీ అభ్యర్థి తనకు, ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిలకు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీల్లో 99శాతం నెరవేర్చామన్నారు. హామీలన్నీ నెరవేర్చి ప్రజల్లో నమ్మకాన్ని పెంచుకున్న ఏకైక వ్యక్తి సీఎం జగన్ మోహన్‌రెడ్డి అని అన్నారు. గ్రామాల్లోనే సచివాయం, ఆర్బీకే, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి సేవలందిస్తున్నామన్నారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టి సంక్షేమాభివృద్ధికి మద్దతివ్వాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్‌రెడ్డి, డీఏఏబీ చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, ఏపీటీడీసీ డైరెక్టర్లు సాయికిషోర్‌రెడ్డి, నాగేంద్రలు, చెవ్వు శ్రీనివాసులరెడ్డి, ఎల్‌వీ మోహన్ రెడ్డి, కేతా చక్రపాణి, సీడీ నాగేంద్ర, జెడ్పీటీసీ రత్నమ్మ, సుబ్బరామరాజు, సుధాకర్‌రాజు, ఉమామహేశ్వర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఓటమిని భయంతోనే సీఎంపై దాడి



వెంకటాయపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

సిద్దవటం : రాష్ట్రంలో జరగనున్న ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీలు ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడికి పాల్పడ్డారని వైఎస్ఆర్‌సీపీ మండల ఇన్‌చార్జి మేడా మధుసూదన్‌రెడ్డి, రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి ఆకేపాటి అమర్‌నాథ్ రెడ్డి తనయుడు సాయి భరత్‌రెడ్డిలు అన్నారు. సిద్దవటం మండలంలోని వెంకటాయపల్లి, పొన్నవోలు, కొత్తపల్లి, చలమారెడ్డి కొట్టాలు, జ్యోతి గొల్లపల్లె, జ్యోతి, ఎస్టీకాలనీలలో వారు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి, వేయించి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. ఆయన చేస్తున్న బస్సుయాత్రకు విపరీతమైన ప్రజాదరణ వస్తుండటంతో ఇక ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని ఎదుర్కోలేమనే ప్రతిపక్ష పార్టీలు ఓర్వలేక రాళ్లదాడికి పాల్పడ్డారన్నారు. జగన్‌పై దాడి చేసిన నిందితులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి ఏకుల రాజేశ్వరెడ్డి, జెడ్పీటీసీ శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాసులరెడ్డి, వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనర్ నీలకంఠారెడ్డి, యూత్ కన్వీనర్ శ్రీనివాసులరెడ్డి, వల్లీఖాన్, జేసీఎస్ కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, ఎంపీటీసీలు జి.చంద్రశేఖర్‌రెడ్డి, డేరంగుల శివయ్య, పార్టీ నాయకులు కె.వి.సుబ్బయ్య, విజయమ్మ, జ్యోతి శివారెడ్డి, మల్లికార్జునరెడ్డి, జ్యోతి రామసుబ్బారెడ్డి, గోపాలస్వామి, జ్యోతి లక్ష్మిరెడ్డి, శివకుమార్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో అభివృద్ధి పనులకు పెద్దపీట

– ఎన్నికల ప్రచారంలో రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి



ఇంటింట ప్రచారం నిర్వహిస్తున్న మేడా రఘునాథ రెడ్డి, ఎంపీపీ మేడా, ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డిలు

రాజంపేట : చట్టసభల్లోనే కాకుండా పార్టీ పదవులు, నామినేటెడ్ పోస్టుల్లో అన్ని వర్గాలకు సమాన ప్రాధాన్యత కల్పించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డి అన్నారు. ఆదివారం ఎంపీపీ మేడా విజయభాస్కర్ రెడ్డి, ఆకేపాటి అనిల్‌కుమార్ రెడ్డిలతో కలసి మేడా రఘునాథరెడ్డి పాటూరు పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ అభివృద్ధి రెండు కళ్లుగా భావిస్తూ జనరంజక పాలన అందిస్తున్న వైఎస్సార్‌సీపీకే తిరిగి రాష్ట్ర ప్రజానీకం పట్టం కట్టడానికి ఎదురు చూస్తున్నారన్నారు. మే 13న జరిగే ఎన్నికలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఓటు వేసి జగనన్న రుణం తీర్చుకోవడానికి ప్రజానీకం సిద్ధంగా ఉన్నారన్నారు. ఎన్నికల వేళ ప్రతిపక్షాలు చేసే బూటకపు హామీలను విశ్వసించవద్దని సూచించారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అన్నం నాగేంద్ర, సర్పంచ్ అక్కిరెడ్డి మోహన్ రెడ్డి, జెడ్పీటీసీ గడికోట వెంకట సుబ్బారెడ్డి, ఎంపీటీసీ రమేష్ రెడ్డి, గాల సుధాకర్ రెడ్డి, బూసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, విజయుడు, ఇలియాజ్, వార్డు మెంబర్ అప్సర్, కసిరెడ్డి నరసింహారెడ్డి, మోదుగుల చంద్రశేఖర్ పాల్గొన్నారు.